
25-03-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 185 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి







ఉగాదికి కాబినెట్ విస్తరణ ఉంటుందనే చర్చ నేపథ్యంలో సీఎం టూర్‌పై ఆసక్తి నెలకొంది. హైకమాండ్ పిలుపుతో సీఎంతోపాటు మరో ముగ్గురు నేతలు హస్తినకు వెళ్తున్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి చేరుకున్నారు.ఆరునెలలుగా రేవంత్ కేబినెట్ విస్తరణ ఉంటుందని రకరకాలుగా వార్తలు వస్తున్నాయి.



2 లో

# ఢిల్లీకి రేవంత్.. భట్టి

**కాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవుల సెకండ్ లిస్ట్‌పై చర్చించే అవకాశము న్నట్లు తెలుస్తోంది**

సీఎం రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లిన ప్రతీసారి ఇలాంటి చర్చ జరుగుతుంది. పలుమార్లు సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చినప్పటికీ, ఊహాగానాలు మాత్రం ఆగలేదు.. కంటిన్యూ అవుతున్నాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ పెద్దలకు ఏఐసీసీ నుంచి పిలుపు వచ్చింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ సీఎం రేవంత్ తోపాటు డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్‌కు పిలుపు వచ్చినట్టు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అందుబాటులో ఉండాలన్నది దాని సారాంశం.



## గజ్వేల్ పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది

- కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తున్నాం
- కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతాం
- ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం
- నెలరోజుల్లో.. బాధిత కుటుంబాలతో చర్చించి ఆదుకునేలా చర్యలు
- గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి


**జయభేరి, హైదరాబాద్ :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తుండగా, కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ కాంగ్రెస్ నేతలను తన నివాసానికి రప్పించి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి,

...మిగతాది 2 లో

## ఉగ్రవాదులు దేశంలోకి చొరబడే అవకాశం ఉంది

***సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సూపర్ స్టార్ రజనీకాంత్***



**జయభేరి, చెన్నై మార్చి 24 :**

సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు.మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం


...మిగతాది 2 లో




2 లో

## సాయం అందించే చేతులకు వేదిక పీ4

- సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే లక్ష్యం
- ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చు
- అండగా నిలిచేవారు 'మార్గదర్శి' - లబ్ధి పొందేది 'బంగారు కుటుంబం'
- మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది సంకల్పం
- ఉగాది రోజున అమరావతిలో పీ4 ప్రారంభం
- పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చిన ముఖ్యమంత్రి



# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్

2 లో



## కాంగ్రెస్ పాలనలో ధ్వంసమవుతున్న పల్లెలు

**జయభేరి, హైదరాబాద్ మార్చి 24 :**

కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని

...మిగతాది 2 లో



## కేసు కోర్టులో ఉంది

**బెట్టింగ్ యాప్స్ పై శ్యామల**

**జయభేరి, హైదరాబాద్, మార్చి 24:**

బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసిన వారిని తెలంగాణ పోలీసులు విచారణకు పిలుస్తున్నారు. ఒక్కొక్కరే వెళ్తున్నారు, తమకు తెలిసిన సమాచారం చెప్తున్నారు. కానీ వీరంతా ముసుగులేసుకుని,

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఢిల్లీకి రేవంత్.. భట్టి

ముఖ్యంగా కాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవుల సెకండ్ లిస్ట్‌పై చర్చించే అవకాశము న్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి ఢిల్లీకి వెళ్ళనున్నారు సిఎం రేవంత్ రెడ్డి. పార్టీ పెద్దలతో సమావేశం కానున్నారు. ఆరుగుర్ని కేబినెట్‌లోకి తీసుకుంటారా? లేదంటే ఐదుగుర్ని కేబినెట్ లోకి తీసుకుని ఒక దానిని పెండింగ్‌లో పెడతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై చాన్నాళ్లుగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటివరకు కొన్ని ఉమ్మడి జిల్లాలు, సామాజిక వర్గాలకు కేబినెట్‌లో అవకాశం లేదు. దీన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఓ లిస్టు కూడా రెడీ అయినట్లు అంతర్గత సమాచారం. సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం పార్టీ పెద్దలు తెలంగాణ ముఖ్యనేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత దీనిపై ప్రకటన చేస్తారా? ఉగాదికి చేస్తారా? అనేది తేలాల్సివుంది. చాలామంది ఆశావహులు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. తమవంతు పైరవీలు చేస్తున్నారు.మంత్రివర్గంలో పదవులు రాని నేతలు పార్టీ పదవులు ఇవ్వాలి ఆలోచన చేస్తున్నట్లు ఢిల్లీ సమాచారం. అధికారంలోకి వస్తే మంత్రి పదవులు ఇస్తామని ఎన్నికల ముందు కొందరి నేతలకు హామీ ఇచ్చారు హైకమాండ్ పెద్దలు. వాళ్లలో కొందరికి ఇచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు ప్రాతినిధ్యం లేదు. బీసీ కులగణన నేపథ్యంలో మున్నూరు కాపు కమ్యూనిటీకి ప్రయార్టీ ఇవ్వాలన్నది ఆలోచనగా చెబుతున్నారు. సామాజిక సమీకరణాలు వర్కవుట్ అయితే.. ఉమ్మడి జిల్లాల ప్రాధాన్యత సెట్ కావడం లేదు. దీనికి సంబంధించి పలుమార్లు విస్తరణ వాయిదా పడుతూ వచ్చింది. రంగారెడ్డి నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, కరీంనగర్ లక్ష్మణ్, వివేక్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ నుంచి ఆది శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి ఛాన్స్ దక్కడ ఖాయమని అంటున్నారు. మహబూబ్‌నగర్ శ్రీహరి ఇవ్వడం ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతోంది. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్ పెద్దలు ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి పదవులపై చర్చ జరుగుతోంది. పదవుల ఉత్కంఠకు తెరపడాలంటే ఆశావహులు కొన్ని గంటలు వెయిట్ చేయక తప్పదు.

## సాయం అందించే చేతులకు వేదిక పీ4

రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పీ4 విధానం ద్వారా ప్లాట్‌ఫామ్ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగాది రోజున ప్రారంభించే జీరో పావర్టీ - పీ4 విధానంపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సాయం అందించేందుకు ఎవరైనా ముందుకు రావొచ్చని, ఎవరినీ ఇందుకోసం ఒత్తిడి చేయొద్దని అధికారులకు సూచించారు. ఎన్నారైలు కూడా పీ4లో భాగస్వాములు కావొచ్చని...గతంలో తన హయాంలో చేపట్టిన జన్మభూమి తరహాలోనే పీ4 కార్యక్రమానికి కూడా ప్రజాదరణ వస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. పేదలకు మద్దతుగా నిలిచేందుగా స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పీ4 విధానంలో ప్రభుత్వ పాత్ర కేవలం ఇరువర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడమేనని, ప్రభుత్వం తరపున ఎవరికీ అదనపు సాయం ఉండదని చెప్పారు. ఉన్నతవర్గాల వాళ్లు సాయానికి ముందుకొచ్చేలా వారిలో స్ఫూర్తి నింపాలని ముఖ్యమంత్రి అన్నారు. లబ్ధి పొందేవారిని 'బంగారు కుటుంబం'గా, సాయం చేసే వారిని 'మార్గదర్శి'గా పిలవాలని సూచించారు. బంగారు కుటుంబానికి ఎంపికలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని చెప్పారు. గ్రామసభ, వార్డు సభలు నిర్వహించడం ద్వారా తుది జాబితా రూపొందిస్తే వివాదరహితంగా ఉంటుందని అన్నారు. పీ4 కార్యక్రమానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాల ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని సీఎం అన్నారు. పీ4 కార్యక్రమం అనేది సమాజంలో అత్యంత వెనకబడిన వర్గాలకు చేయూతనిచ్చేందుకు చేపట్టిన కార్యక్రమం అని అన్నారు. పీ4, ప్రభుత్వ పథకాల అమలుకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రజల్లో ఎలాంటి అనుమానాలకు అధికారులు తావివ్వకూడదని తెలిపారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒకరైనా హాజరయ్యేలా, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పేదరిక నిర్మూలన జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్యం చేరే వరకు పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది.

## గజ్వేల్ పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది

భూమ్ రెడ్డి లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చర్చిద్దామని, వారిని అన్ని రకాల ఆదుకునేలా చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గజ్వేల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులకు నిధులను మంజూరి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డి ఆరోగ్యం బాగా లేనప్పటికీ పాదయాత్ర చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరచాలనం, అభివాదం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టా గౌడ్, నాయకులు వెంకట్ నర్సింహరెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, సుకేందర్ రెడ్డి, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, మాధవరావు, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ధ్వంసమవుతున్న పల్లెలు

ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు.అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నాడు పచ్చబడ్డ పల్లెలు.. నేడు ఎండుతున్నాయి. తాగునీటికి గోస వచ్చిందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు.నాడు గ్రామాల కోసం పల్లె ప్రగతి.. పట్టణాల కోసం పట్టణ ప్రగతి నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## ఉగ్రవాదులు దేశంలోకి చొరబడే అవకాశం ఉంది

అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్

**దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి.**




**2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డొట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది.**

నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు.

ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు.

కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డొట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది.

ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపు లేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని CBDT హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది.

2022, 23లో దాతలు ఐటీ చట్టంలోని 80GGB అలాగే 80GGC కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయట పెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023 24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80GCCని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు.

ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయట పెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి.

అయినా సరే కొందరు ఎవరికీ దొరుకుతాం అన్న ఉద్దేశంతో రెచ్చిపోతూనే ఉన్నారు. కమీషన్లు తీసుకుని విరాళాలు స్వీకరిస్తున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఎక్కువగా గుజరాత్, తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్నట్లు ఐడెంటిఫై చేశారు. ఇలా తప్పుడు క్లెయిమ్ లు చేసిన వారు ఎవరైనా ఉంటే.. 200 శాతం ఫైన్ నుంచి తప్పించుకునేందుకు మార్చి 31, 2025 లోపు అప్డేట్ చేసిన ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ ఫైన్ సహా శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐటీ సెక్షన్ 80 జీజీసీని దుర్వినియోగం చేయొద్దని ఐటీ శాఖ అలర్ట్ చేస్తోంది. ఇలా నకిలీ విరాళాలు ఇస్తూ పన్ను రిటర్న్ లలో మోసపూరిత క్లెయిమ్స్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈ చర్యలు ఫలించి డిసెంబర్ 2024 వరకు, దాదాపు 90 వేల మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు తగ్గింపు క్లెయిమ్‌లను ఉపసంహరించుకున్నారు.చట్టం ప్రకారం, పన్ను నుంచి తప్పించుకోవడానికి రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వగల మొత్తానికి ఎలాంటి పరిమితి లేదు. ఇది కూడా చాలా మందికి కలిసి వస్తోంది. అయితే మీ నియోజకవర్గాల్లో పోటీ పెట్టని గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 5 లక్షలు ఆపై విరాళం ఇచ్చి.. సెక్షన్ 80GGC కింద ట్యాక్స్ బెనిఫిట్ క్లెయిమ్ చేసుకుంటే... ఈజీగా ఐటీ శాఖకు దొరికిపోవడం ఖాయమే. సో బీ అలర్ట్. కొన్ని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వల్ల మిగితా వాటికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

## కేసు కోర్టులో ఉంది

మాస్క్ లేసుకుని మీడియాకి మొహం చాటేస్తున్నారు. మీడియా కంటపడేందుకు కూడా భయపడుతున్నారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం కాస్త ధైర్యం చేశారు. ఒక రాజకీయ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నానన్న ఆలోచనతోనేమో ఆమె మీడియా ముందుకొచ్చి మాట్లాడారు. మీడియాని చూసి పారిపోలేదు, అలాగని మాస్క్ లేవీ పెట్టుకుని తన ఐడెంటిటీని దాచిపెట్టే ప్రయత్నం కూడా చేయలేదు. అయితే పోలీస్ విచారణపై ఇప్పుడేమీ చెప్పలేనంటూ ఆమె తెలివిగా మాట్లాడి తప్పించుకున్నారు.

బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ కేసు గురించి ప్రస్తుతం మాట్లాడలేను: శ్యామల విచారణకు సహకరిస్తున్నాను

చట్టం, న్యాయ వ్యవస్థ మీద నాకు నమ్మకం ఉంది. ఈ విషయంలో నిందితులను పట్టుకోవడానికి పోలీసులకు నా వంతుగా సహకరిస్తా..

అది తప్పే.. బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయడం తప్పేనని శ్యామల ఒప్పుకోవడం విశేషం. డెఫ్నెట్ గా ఇది తప్పు అని ఆమె అన్నారు. అయితే నష్టపోయిన కుటుంబాలకు ఆ లోటు తీర్చలేనిదని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉండగా, బెట్టింగ్ యాప్స్ గురించి తానేది మాట్లాడినా తప్పు అవుతుందని అన్నారు శ్యామల. ఇక నిందితుల్ని పట్టుకోవడంలో తనవంతు పోలీసులకు సహకరిస్తానన్నారు. కేసు విచారణలో కూడా పోలీసులకు సహకరిస్తున్నానని, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందన్నారామెశ్యామలపై కేసు పెట్టిన తర్వాత ఆమెకంటే ఎక్కువగా వైసీపీ టార్గెట్ అయింది. ఇలాంటి వారందరికీ జగన్ అధికార ప్రతినిధి పదవులిచ్చారంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. బెట్టింగ్ వార్తలను కవర్ చేసే విషయంలో సాక్షి మీడియా తిప్పలు అన్నీ ఇన్నీ కావు. కొన్నిరోజులపాటు అసలు శ్యామల పేరే లేకుండా వార్తలిచ్చింది. ఆ తర్వాత ఆమె పేరు వాడినా, మిగతా వాళ్లపై పెట్టినంత ఫోకస్ ఆమెకు ఇవ్వలేదు. శ్యామల విషయంలో సేఫ్ గేమ్ ఆడాలని చూసింది సాక్షి. కానీ ఆమె ఎవరు, వైసీపీతో ఆమెకున్న సంబంధమేంటి, జగన్ దగ్గర ఆమెకున్న పలుకుబడి ఏంటి..? అనేది అందరికీ తెలిసిన విషయమే. అందుకే బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై నమోదైన కేసుల విషయంలో వైసీపీ ఎక్కువగా ఇబ్బంది పడిందనే చెప్పాలి.ఇక శ్యామల కేసు విషయానికొస్తే.. ఆమె కూడా బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు ఆమెపై కేసు పెట్టారు. ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పోలీసులు ఒకసారి నోటీసులిచ్చారు. అయితే ఆమె ఆ నోటీసులకు స్పందించలేదు. విచారణకు హాజరుకాకుండా నేరుగా ఆమె హైకోర్టు తలుపు తట్టారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో అరెస్ట్ చేయకుండా తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్ కూడా వేశారు. ఈ పిటిషన్ లను విచారించిన హైకోర్టు.. శ్యామలకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఆమెను తొందరపడి అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని పోలీసులకు సూచించింది. ఈ నేపథ్యంలో తన న్యాయవాదితో కలసి యాంకర్ శ్యామల విచారణకు వచ్చారు.మొత్తమ్మీద మిగతా వారిలాగా ముసుగు వేసుకుని రాకుండా శ్యామల కాస్త ధైర్యంగా రావడం విశేషం. అరెస్ట్ చేయొద్దని హైకోర్టు చెప్పడంతో శ్యామలకు ఆ భయం లేకుండా పోయింది. అందుకే ఆమె మీడియాని కూడా ఫేస్ చేశారు. ఈ విషయంలో జగన్ పరువుని ఆమె కాస్తో కూస్తో కాపాడినట్టయింది. ఇక ఈ కేసు తర్వాత ఆమె వైసీపీ తరపున ఎక్కడా మీడియా ముందుకు రాలేదు. ఆ పార్టీ కూడా ఇప్పుడప్పుడే శ్యామల సేవలు వినియోగించుకోవాలనుకోవట్లేదు. మరి భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి.

## మరో ఎమ్మెల్సీ ఎన్నిక

జయభేరి, హైదరాబాద్, మార్చి 24

తెలంగాణలో మరో ఎమ్మెల్సీ వచ్చింది. ఈ సారి హైదరాబాద్ పరిధిలోని స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీ జరగనుంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన ప్రభాకర్ రావు పదవి కాలం ముగుస్తోంది. ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.

**ఎమ్మెల్సీఎన్నిక షెడ్యూల్ ఇదీ**
**28 మార్చ్ నోటిఫికేషన్, ఎప్రిల్ 04 నామినేషన్ చివరి తేదీ.. ఎప్రిల్ 07 నామినేషన్ స్క్రూటిని ఎప్రిల్ 09 నామినేషన్ ఉపసంహరణ గడువు, పోలింగ్ ఎప్రిల్ 23, కౌంటర్ ఎప్రిల్ 25.**

హైదరాబాద్ స్థానిక సంస్థల నుంచి సుదీర్ఘ కాలంగా ప్రభాకర్ రావు ఎమ్మెల్సీగా ఉన్నారు. మొదట్లో ఆయన కాంగ్రెస్ తరపున గెలిచారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సమయంలో బీఆర్ఎస్ లో చేరారు. మళ్లీ ఆ పార్టీ తరపున గెలిచారు. అయితే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి ఫిరాయించారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే మరోసారి కాంగ్రెస్ పార్టీ ఆయనకు అవకాశం ఇస్తుందా లేద అన్నదానిపై సందేహాలు నెలకొన్నాయి. హైదరాబాద్ పరిధిలోని స్థానిక సంస్థల సభ్యులంతా కలిసి ఎమ్మెల్సీని ఎన్నుకుంటారు. హైదరాబాద్ మొత్తం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాబట్టి కార్పొరేటర్లు ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ లేదు. బీఆర్ఎస్



పార్టీకి కూడా పూర్తి మెజార్టీ లేదు. మజ్లిస్ పార్టీకి బలం ఉంది కానీ.. గెలించే మద్దతు లేదు.. కానీ మూడు పార్టీలు గెలిస్తే ఆ పార్టీకి గెలుపు వస్తుంది.. ముఖాముఖి పోరు జరిగితే మాత్రం ఇతర పార్టీల ఓట్లు కావాల్సి వస్తుంది.అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఈ స్థానాన్ని మజ్లిస్ కు ఇచ్చేందుకు అంగీకరించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ స్థానం మజ్లిస్ సభ్యుడిది. ఆయన రిటైరైనా.. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ కు అవకాశం కల్పించలేదు. సీపీఐ నేతకు ఎమ్మెల్సీ ఇచ్చారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ మజ్లిస్ కు ఇచ్చే ఒప్పందం మీదనే వారు ఎలాంటి డిమాండ్ చేయలేదని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. మజ్లిస్ కు కాంగ్రెస్ మద్దతు ఇస్తే బీఆర్ఎస్ కూడా పోటీ చేసే అవకాశం ఉండదని భావిస్తున్నారు మజ్లిస్ ఎమ్మెల్సీ అభ్యర్థినే ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

# రైతు బంధును మిగిన రాబందు సీఎం

- మిస్టర్ రేవంత్ చిల్లర మాటలు మానుకో
- 17 నెలల పాలనలో గజ్వేల్ కి నిధులు శూన్యం
- గజ్వేల్ కి మాజీ సీఎం కెసిఆర్ కు తల్లి పిల్లల పేగు బంధం
- గజ్వేల్ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమైంది



**జయభేరి, గజ్వేల్ మర్చి 24 :**

రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఫైరయ్యారు. సోమవారం గజ్వేల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండి పడ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్తుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దార ని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లో ప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లో ఒక్క రూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగ ర్ భునిర్వాసితులకు రూ.1260 కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ళ సమస్యలను పరిష్కరించామని అన్నారు.



ఒక 5 నుండి 10 శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకు రూ. 200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపోతుందని అన్నారు.ఆనాడు మల్ల న్నసాగర్ నిర్వాసితుల పక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని ప్రశ్నించారు. నిజమైతే అధికారంలో ఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్వాసితులకు తక్కువ పరిహారం ఇస్తున్నారని ప్రశ్నించిన మీరు ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరే కాబట్టి మేము ఇచ్చిన పరిహారానికి డబుల్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ఈనెల 26వ తేదీన అసెంబ్లీలో ఇరిగేషన్ పద్దు మీద కట్ మోషన్ ఇచ్చామని మల్లన్న సాగర్ నిర్వాసితుల పక్షాన నిలదీస్తామని అన్నారు.మీ దరిద్రపు పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలు పైన దృష్టి పెట్టాలని హితవు పలికారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని మదీనా మజీద్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వంటేరు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ తొలి చైర్మన్, తెలంగాణ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లేడీ అఘోరిపై కేసు

**జయభేరి, గుంటూరు, మార్చి 24**

రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన లేడీ అఘోరీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నగ్నంగా దేవాలయాలకు వెళ్తూ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో వైరల్ గా మారింది. ఇప్పటికే పలు చోట్ల చాలా మందితో గొడవకు దిగుతూ హల్ చల్ చేసింది. పోలీసులను నోటికి ఇష్టమొచ్చినట్టు తిడుతూ వీరంగం సృష్టిస్తుంది. అయితే, తాజాగా మంగళగిరి పోలీస్ స్టేషన్ లో లేడీ అఘోరీపై కేసు నమోదైంది. శ్రీ వర్షణి అనే అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో లేడీ అఘోరీపై ఫిర్యాదు చేశారు.అయితే, ఇటీవల వర్షిణి అనే అమ్మాయి కోసం వెళ్లిన ఈ లేడీ అఘోరీని ఓ వ్యక్తి చితకబాదిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. వర్షిణికి తాను దీక్ష ఇచ్చినట్టు అఘోరీ చెప్పిన ఆడియో కూడా సోషల్ మీడియాల లీక్ అయ్యింది. అయితే ఓ వ్యక్తి చితకబాదిన లేడీ అఘోరీ మాత్రం చూస్తూ సైలెంట్ గా ఉండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అదే సమయంలో అఘోరీకి, వర్షిణికి మధ్య సంభాషణ జరగగా.. తను ఇప్పుడు చూడడానికి రాకపోతే చచ్చిపోతానంటూ అఘోరీని వర్షిణి బెదిరింపులకు కూడా గురిచేసింది.ఇంతకుముందే శ్రీవర్షణి అనే అమ్మాయికి తాను దీక్ష ఇస్తున్నట్లు పలుమార్లు లేడీ అఘోరీ చెప్పింది. ఆ అమ్మాయి ఇక ఎప్పటికీ తనతోనే ఉంటుందని పేర్కొంది. చాలా మంది ఆడపిల్లలు తన వద్దకు వస్తున్నారని.. ఎవరైనా సరై ఇష్ట పడి శిక్షణ తీసుకోవాలంటే భగవంతునికి సేవ చేసుకోవాలని తెలిపింది. అలా అయితేనే తాను శిక్షణ ఇస్తానని చెప్పుకొచ్చింది. తనను నమ్ముకుని వచ్చిన ఆడబిడ్డలను మంచి స్థితికి తీసుకుని వెళ్తానని పేర్కొంది. ఇక తనతో పాటు ఉన్న అమ్మాయి వర్షిణిని కూడా తనలాగే మహిళల కోసం పోరాడే వ్యక్తిలా తీర్చి దిద్దుతానని లేడీ అఘోరీ చెప్పుకొచ్చింది.యువతి తనకు కాల్ చేసిందని.. తన దగ్గర దీక్ష తీసుకుంటానని చెప్పడంతో పరిచయం అయిందని లేడీ అఘోరీ పేర్కొంది. ఇక ఇలాంటి ఆడపిల్లలకు మాత్రమే శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపింది. ఆడ పిల్లలను ఆడ పులిలా తీర్చి దిద్దడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పుకొచ్చింది. అయితే, అమ్మాయి వర్షిణి మాట్లాడిన మాటలు సోషల్ మీడియా వైరల్ గా మారాయి. 'ఇప్పటికే అఘోరీ వద్ద దీక్ష తీసుకున్నా. ఇది నా ఒక్కదాని నిర్ణయం కాదని.. మా తల్లిదండ్రులు ఒప్పుకున్నాకే నేను ఈ నిర్ణయం తీసుకున్నా. నేను ఒక బీటెక్ స్టూడెంట్ ని. ఇక నుంచి అఘోరీ మాతే అన్నీ చూసుకుంటానని చెప్పింది. నన్ను సొంత కూతురిలా నన్ను చదివిస్తానని మాట ఇచ్చింది. ఆ నమ్మకంతోనే అఘోరీ అమ్మతో.. ఆమె బాటలోనే నడవాలని నిర్ణయం తీసుకున్నా' అని అమ్మాయి వర్షిణి చెప్పింది.అయితే, లేడీ అఘోరీపై మంగళగిరి పోలీస్ట్ స్టేషన్లో శ్రీవర్షిణి తండ్రి కోటయ్య ఫిర్యాదు చేశారు. తన కూతురు శ్రీ వర్షిణిని అఘోరీ కిడ్నాప్ చేసిందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నిరోజులుగా శ్రీవర్షిణి.. అఘోరీ వద్దనే ఉంటోందని చెప్పారు. 'నాకు తల్లిదండ్రులు' వద్దు అని చెబుతోందని.. అఘోరీపై శ్రీ వర్షిణి కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

# మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డలో ఉన్న స్మశాన వాటికని మోడ్రన్ వైకుంఠధామం గా తీర్చిదిద్దాలని ఉప్పల్ మరియు బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులందరూ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ని వారి కార్పొరేటర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డిని వారి నివాసంలో కలిసి గౌడ కులస్తులు లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గౌడ కులస్తులు ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డితో మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లో నీ అన్ని స్మశాన వాటికలు మోడరన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దారని అభినందిస్తూ, బీరప్ప గడ్డ స్మశాన వాటికలో కనీస వసతులు లేవని



ఎవరైనా చనిపోతే చనిపోయిన వ్యక్తిని పెట్టడానికి దింపుడు గాలెం లేదని, భూమిపైన పెట్టుకొని కార్యక్రమం చేపడుతున్నామని స్నానాల గదులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా బర్నింగ్ యూనిట్ లాంటి కనీస సౌకర్యాలు సరిగ్గా లేవని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారితో మాట్లాడుతూ.. కచ్చితంగా వీలైనంత త్వరలో బీరప్ప గడ్డలోని స్మశాన వాటికని మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాననీ హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్కానగ ర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ మరియు బీరప్ప గడ్డ గౌడ సంఘం కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలి

- బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలన
- నష్టపోయిన రైతుకు ఒక ఎకరానికి రూ 30 వేలు రైతుకు ఇవ్వాలి
- బీజేపీ సీనియర్ నాయకులు

**జయభేరి, గజ్వేల్ మర్చి 24 :**

గత రెండు రోజులుగా ఈదురు గాలులు వడ గండ్ల వానతో నష్టపోయిన గజ్వేల్ పట్టణానికి చెందిన కుక్కల నర్సింలు సర్వేనెంబర్ 75 లోని మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టం అయింది ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేనును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాధడి జస్వంత్ రెడ్డి, కోదండం శ్రీనివాసరెడ్డి పాలకొల్లు వెంకటరామిరెడ్డి మర్కంటి ఏగొండ లు మాట్లాడుతూ తెలంగాణ ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి అన్ని పాలిత రాష్ట్రాలలో అమలవుతున్న



ఫసల్ బీమా యోజనను పథకాన్ని తెలంగాణ లో అమలు చేయకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. గతంలో కూడా బీజేపీ పక్షాన గత తెరాస ప్రభుత్వం పైన కూడా ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన రైతులకు నష్టం తప్పలేదు. కనీసం కాంగ్రెస్ పాలనలో అయినా ఫసల్ బీమా యోజనను అమలు చేస్తారని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుకు ఒక ఎకరానికి 30 వేల రూపాయలను రైతుకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి పిడుచెడు వెంకట్ రెడ్డి కొన్నే రాజిరెడ్డి బండారు మహేష్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాల మేక ఉమా, బిజెపి నాయకులు కొన్నే రాజశేఖ ర్ రెడ్డి, దుబ్బకుంట నరేష్, బజరంగ్దళ్ అనిల్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నయీమ్ ఆస్తులపై అక్రమార్కుల కన్ను

**జయభేరి, నల్గొండ, మార్చి 24:**

నయీమ్ ఎప్పుడో ఎన్‌కౌంటర్‌లో పోయాడు. కానీ.. అతను సంపాదించిన అక్రమాస్తులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు.. నయీమ్ పేరుపై ఉన్న అక్రమ భూములపై కొందరి కన్నుపడింది. సిట్ విచారణతో.. నయీమ్‌కు సంబంధించిన భూముల్ని ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. కానీ.. కొందరు బడాబాబులు అధికారులతో కలిసి.. ఆ భూముల్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తున్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెంచర్.. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోనిది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా పేరిట భారీ హోర్డింగులు పెట్టి.. 222 ఎకరాల లే అవుట్ అంటూ ప్రకటనలిస్తున్నారు. అయినా.. అధికారులు పట్టించుకోవట్లేదు.1991లో ఎస్వీఎస్ రియల్ పేరుతో.. 108 ఎకరాల స్థలం ఇది. తర్వాత.. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వాళ్లు కొనుగోలు చేసి.. 222 ఎకరాల మెగా లేఅవుట్‌గా డెవలప్ చేశారు. ప్లాట్లు అమ్మేస్తున్నారు. అక్కడున్న పరిస్థితుల్ని తెలుసుకోగా.. కేవలం 108 ఎకరాల భూమి మాత్రమే లేఅవుట్‌కి సంబంధించింది. సర్వే



నెంబర్ 12, 13, 14లో ఉన్న 56 ఎకరాలు నయీమ్ పేరిట ఉన్న భూములు. అదేవిధంగా సర్వే నెంబర్ 17, 18లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇలా.. మొత్తంగా 80 ఎకరాల భూముల్ని.. అక్రమంగా వెంచర్‌లోనే కలిపేశారు.108 ఎకరాలున్న లేఅవుట్‌ని.. 222 ఎకరాలుగా చూపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని బిగ్ టీవీ వెలుగులోకి తీసుకురావడంతో.. హోర్డింగుల్లో 222 ఎకరాలు కనబడకుండా కవర్ చేశారు. విజయవాడ హైవే నుంచి వెంచర్‌లోకి వేసిన రోడ్డుకు.. 30 ఫీట్ల వరకే పర్మిషన్ ఉంది. అడ్డదారిలో.. 60 ఫీట్ల రోడ్డు కోసం పర్మిషన్ తెచ్చుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.

విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వెంచర్ వ్యవహారాన్ని.. యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌గా స్పందించిన అధికార యంత్రాంగం.. ఆర్డీవోతో విచారణ జరిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.. లే అవుట్ కేవలం 108 ఎకరాలు మాత్రమేనని చెబుతున్నారు. జనాన్ని మోసం చేసేలా.. 222 ఎకరాలుగా చూపుతూ.. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన విజయ్ జేబీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకుంటామంటున్నారు.నయీమ్ పేరిట ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. కొందరు బడా వ్యాపారులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో కలిసి అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# తాణంలో అనకాపల్లి టిఎన్టియుసి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం

**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలం తానం గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ టీ ఎన్ టీ యు సి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీ ఎన్ టీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజును అనకాపల్లి పార్లమెంట్ టీ ఎన్ టీయుసి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు పుష్ప గుచ్చము అందజేసి స్వాగతం తెలిపారు.అనకాపల్లి టి ఎన్ టి యు సి నాయకులు లెనిన్ బాబు, సూర్యనారాయణ , నరేంద్ర కుమార్, గొర్లి శ్రీను, గణేష్ మరియు ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్మికుల సమస్యల పైన మరియు టి ఎన్ టియుసి బలోపేతం కోసం పార్టీ కార్యాచరణ గురించి మరియు అనకాపల్లి జిల్లా పరిది లో పరిశ్రమలలో తరచూ జరుగుతున్న ప్రమాదాలలో కార్మికుల భద్రత విషయంలో జరుగుతున్న లోటుపాట్లు మరియు వాటి పై కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి హక్కుల కొరకు టి ఎన్ టియుసి దృష్టి సారించాల్సినదిగా దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- బొచ్చు కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు



**జయభేరి, హన్మకొండ, మార్చి 24:**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ప్రభుత్వ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా విద్యార్థులకు అందించాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కావెంజర్లకు నాలుగు ఐదు నెలల నుండి జీతాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నీ అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగయ్య కుటుంబాన్ని పరామర్శించిన డా. ఖాళీ ప్రసాద్



**జయభేరి, పరకాల, మార్చి 24:**

పరకాల పట్టణ జనసంఘ్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు దావు ఆగయ్య (బొంబాయి ఆగయ్య) నిన్న స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, నాయకులు దగ్గు విజేందర్ రావు, సంగా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం లాయర్ల నిరసన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేస్తూ న్యాయవాది ఇజ్రాయేల్ పై దాడి చేసి చంపిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని డైమండ్ చేస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన దేవరకొండ బార్ న్యాయవాదులు నిరసన చేపట్టారు. న్యాయవాదులు మాట్లాడుతూ.. అడ్వాకెట్ ప్రొటాక్షన్ యాక్ట్ ను వెంటనే అసెంబ్లీలో అమోధించి న్యాయవాదులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. న్యాయాన్ని రక్షించే న్యాయవాదులను ఇలా దారుణంగా హత్య చెయ్యడం న్యాయవ్యవస్థకే మంచిది కాదని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి న్యాయవాదులకు రక్షణ కలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేమ్మికంటి రామశంకర్,గట్టు ఇంద్రవరప్రసాద్, మాడెం రాములు, మహమ్మద్ ముస్తాఖ్ ,దుర్గ, రవి,ఎర్ర కృష్ణ, కొమ్ము రాజశేఖర్, వస్కుల శ్రీనివాస్, కొర్ర కిషన్, మంటిపల్లి యాదయ్య,బొడ్డు ఆంజనేయులు, జాటావత్ రమేష్, రాజ్ కుమార్, లత తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు

**జయభేరి, చింతపల్లి :**

ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మి గట్టు మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా రవీంద్ర కుమార్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,వాంకుడావత్ బాల్ సింగ్,యం.డి ఖాలేద్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి, వింజమూరి అరుణ్ కుమార్, వింజమూరి లక్ష్మయ్య,పూజారి గండికోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కొరకు ఆర్థిక సాయం



**జయభేరి, పీ ఏ పల్లి :**

పీ ఏ పల్లి మండలం పెద్దగట్టు గ్రామంలో సీత రామాంజనేయుల స్వామి ఆలయ అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా 50వేల 116 రూపాయలు ఆర్థిక సాయం అందించిన యంగ్ లీడర్ రమావత్ బాలాజీ నీ మాజీ సర్పంచ్ నరేందర్ శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు గ్రామ మాజీ సర్పంచ్ నరేంద్ర దన్ సింగ్ నాయక్ కిలారి కొండల్ పాండు నాయక్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీను ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నిక లో పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా పగిడిమర్రి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మాకం సాయి కుమార్, కోశాధికారిగా పున్న శివకుమార్, ఉపాధ్యక్షులుగా దువ్వాసి రాజేష్. జెల్లా అంజి. నామని చరణ్. పగిడిమర్రి నాగేంద్ర కార్యదర్శిగా కోట మణికంఠ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు అప్పం ప్రకాష్, ఇడం చంద్రమౌళి, కార్యదర్శులు జల్దా భాస్కర్, వనం శ్రీను, సహాయ కార్యదర్శులు మాకం చంద్రమౌళి, వనం శ్రీను.గంజి హరి,చిలువేరు సత్యం.గుండు కృష్ణ.చిలువేరు పుల్లయ్య. పులిజాలా జాని తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన అధికారులు

- పరీక్ష కేంద్రాలవద్ద పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు
- ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరీక్ష కేంద్రాలను ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి, సీఐ నరసింహులు, తహసిల్దార్ సంతోష్ కిరణ్ పరీక్ష కేంద్రాలు సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు.పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవంచనియా సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలని కోరారు.

# జీతం లేక రోడెక్కిన ప్రైవేట్ ఉపాధ్యాయులు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలోని మైనంపల్లి గేటు దగ్గర గల ఎం ఎన్ విద్యామందిర్ స్కూల్ లొ పని చేస్తున్న టీచింగ్,నాన్‌టీచింగ్ సిబ్బంది కి గడిచిన అయిదు నెలల నుండి యజమాని నరేష్ చారి జీతాలు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నారని వారు వాపోయారు. ఇంకా ఒక నెల అయితే స్కూల్ అయిపోతుందని తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మీరు అనుకున్న టైం కు జీతం రాదు నేను అనుకున్న టైం కు జీతం వేస్తా అని కనీస మర్యాద లేకుండా మాట్లాడతారని అన్నారు. ఏ టీచర్ జీతమడిగితే ఆ టీచర్ ని నిర్దాక్షిణంగా తీసివేస్తాడని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దె ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం అయిందని వారు తమ గోడును వెల్లబోసుకున్నారు. అందరం జీతం అడిగితే రేపు మాపు అని దాటవేస్తున్నారని తెలిపారు. అందరం ఖచ్చితంగా అడిగితే మిమ్మల్ని ఏ స్కూల్లో పనిచేయకుండా చేస్తానని స్కూలు యజమాని నరేష్ చారి బెదిరిస్తున్నాడని,జీతం అడిగితే మాకు కనీసం మర్యాద ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్ లొ గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన మండల విద్యాధికారి కూడా మా గోడు పట్టించుకోవడం లేదని చెప్పారు.అయిదు నెలల నుండి జీతం లేక మేము చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.ఈ సమస్య నుండి మమ్మల్ని గట్టేక్కించాలని వాళ్లు మీడియా ముందు వాపోయారు.ఎవరైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐదు నెలలు ఆగామని తెలిపారు.ఇన్ని రోజులు పిల్లల భవిష్యత్తు గూర్చి ఆలోచిస్తే మాకు భవిష్యత్తు లేకుండా పోతుందని వాపోయారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే నిరవధిక బంద్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 27న మక్కా మస్జిద్ లో షబ్ ఏ ఖదర్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణం లోని స్థానిక మక్కా మస్జిద్ లో షబ్ ఏ ఖదర్ నిర్వహిస్తున్నట్లు ఈద్గా , మక్కా మస్జిద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీ మొద్దీన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 27 న గురువారం షబ్ ఏ ఖదర్ కు మక్కా మస్జిద్ లో పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు కొనసాగుతాయని, మస్జిద్ లో జాగారం ఉంటుందన్నారు, ఆ తర్వాత రాత్రి 1 గంట వరకు పలువురు ముఖ్య అతిధులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. షబ్ ఏ ఖదర్ సందర్భంగా మక్కా మస్జిద్ కు ముఖ్య అతిధిగా నల్లగొండ జిల్లా తబ్లిఖి జమాత్ కన్వీనర్ మహ్మద్ అన్వరోద్దీన్ విచ్చేస్తున్నారని తెలిపారు.

అనంతరం తెల్లవారు జామున మూడు గంటలకు తమ తమ కుటుంబాల్లో మరణించిన వారి సమాధుల వద్ద ముస్లిం సోదరులు దువా చేస్తారని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కమిటీ గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు మహ్మద్ ఖదీర్ (సాలర్), మహ్మద్ షబ్బీర్, సభ్యులు ఎండి సలీమ్, సయ్యద్ దస్తగిర్, ఎస్ కె బురాన్, ఎండి ముజీబ్, సయ్యద్ అజీజ్, ఎండి ఖాజా మైనొద్దీన్, మహ్మద్ అఫ్రోజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, మహ్మద్ జాఫర్, మహ్మద్ ఖైసర్, మహ్మద్ షకీల్, సయ్యద్ హమీద్, సయ్యద్ మంజూర్, మహ్మద్ షఫీ, మహ్మద్ ఇస్మాయిల్, ఎస్ కె అంజద్, బారి, షేహాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని సురక్షితమైన ప్రాంతానికి తరలించండి

- మూల స్వయంవరం గ్రామస్తులు ఎంఆర్వో ఆఫీస్ ఎదుట ఆందోళన

**జయభేరి, పరవాడ :**




పరవాడ మండలం కలపాక పంచాయతీ మూల స్వయంవరం గ్రామం ఎన్టిపిసి కాలుష్యంతో తీవ్రమైన జబ్బులతో కాలుష్య కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారని గ్రామాన్ని వెంటనే సురక్షమైన ప్రాంతానికి తరలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం గ్రామస్తులుతో కలిసి డిమాండ్ చేశారు. సోమవారం పరవాడ తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం వద్ద మూల స్వయంవరం గ్రామస్తులు గ్రామాన్ని తరలించాలని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని గ్రామాన్ని కాలుష్యం చేస్తున్న ఎన్టిపిసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తుల ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలియజేస్తూ లోకనాథం గ్రామంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవెన్యూ, మండల అభివృద్ధి అధికారి యంత్రాంగం పర్యటించి గ్రామాన్ని వెంటనే ప్రాంతానికి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచినీరికి, మంచి గాలికి, మంచి నేల కి, మంచి నిద్రకి, ఈ గ్రామ ప్రజలు నోచుకోవడం లేదని అధికారుల ముందు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పునీటి పడటం వలన పంటల పండక పోవడంతో పాటు విద్యుత్ వైర్లు తెగిపడుతున్నాయని విద్యుత్ ఉండడం లేదని కిడ్నీ, చర్మం, ఊపిరితిత్తులు, కంటి సమస్య పశువులు చూలు నిలవకపోవడం అనేక జబ్బులతో అలమటిస్తున్నారని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చే హామీ ప్రకారం గ్రామాన్ని వెంటనే సురక్షమైన ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామాన్ని తరలించడానికి అధికారులు చర్యలు చేపట్టకపోతే ఎన్టిపిసి పరిపాలన కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తాసిల్దార్, ఎంపీడీవోలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, నాగిరెడ్డి రామారావు,బొండా సూరిబాబు, తుంపాల మరిడియా,బత్తిన రాముడు, మరిస రవి, బోండా రాజు, బొండా సరోజినీ, బోండా అనురాధ, బత్తిన లక్ష్మి, బత్తిన పార్వతి, కాలపు రెడ్డి సత్యవతి, కాలిపరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నాం

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వెల్ మర్చి 24 :**



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ కు వెళుతున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం అనేక రూపాల్లో ఆశా వర్కర్లకు హామీలు ఇవ్వడం జరిగిందని, వైద్య శాఖ కమిషనర్ తో చర్చలు జరుగుతున్న సందర్భంలో వివిధ డిమాండ్లు ఒప్పుకోవడం జరిగిందని కానీ వాటిని అమలు చేయడం లేదని అన్నారు.

కనీస వేతన ఎస్ఆర్సి ఈఎస్ఐపిఎఫ్ యాప్స్ రూపంలో వేధింపులు అరికట్టడం ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు పలు దఫాలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపిన పరిష్కారం కానిపక్షంలో చలో హైదరాబాద్కు వెళుతున్న ఆశా వర్కర్లను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగిందని, మహిళలని చూడకుండా ఉదయం ఐదు గంటల నుంచి అక్రమంగా అరెస్టులకు పాల్పడం జరిగిందని కనీసం పిల్లలకు వంట, గృహ పనులు చేసుకోక ముందే తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో వేయడం జరిగిందని అన్నారు ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు ధర్నాలకు నిరసనలకు అనుమతి ఇస్తామంటూనే ఎందుకు నిర్బంధం చేస్తున్నారని ప్రభుత్వానికి ప్రశ్నించారు ప్రభుత్వం కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## వైఎస్ వివేకా హత్య కేసు షర్మిల మౌనం ఎందుకో


**జయభేరి, విజయవాడ, మార్చి 24:**

ఏపీ పీసీసీ చీఫ్ YS షర్మిల మీడియా ముందుకి స్వయంగా వచ్చి రెండు నెలలు అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ ఆమెను 60 రోజులుగా చూసింది లేదు. దానితో షర్మిల ఎక్కడ అనే ప్రశ్న ఏపీ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తోంది. మరోవైపు ఇటీవలే వైయస్ వివేకానంద రెడ్డి ఆరవ వర్ధంతి జరిగింది. ఆ సందర్భంగా కూడా షర్మిల నుండి ఎలాంటి స్పందన వెలువడ లేదు. దానితో అసలు షర్మిల ఎక్కడ ఉన్నారు? ఆమె ఎందుకు ఇంత కీలకమైన ఇష్యూ పై స్పందించలేదు. సునీతకు ఆమెకు మధ్య ఏమైనా అభిప్రాయ భేదాలు వచ్చాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది వైయస్ షర్మిల రెడ్డి కుమార్తె విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నారు. ఆమె అడ్మిషన్ పరంగా తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఉంటుంది. దానికోసం షర్మిల రెడ్డి ఆమె భర్త అనిల్ కుమార్ విదేశాల్లోనే ఉంటున్నారు. కూతురి అడ్మిషన్ తో పాటు ఆమెకు తగిన నివాసం ఏర్పాటు చేసి తిరిగి రానున్నారు. మరో రెండు రోజుల్లో అంటే బుధవారం నాడు విజయవాడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు హాజరు కానున్నారు. వైయస్ షర్మిల పార్టీ పగ్గాలు చేపట్టిన కొత్తలో ఆమెకు పార్టీలోని సీనియర్ నాయకత్వం మనసారా ఆహ్వానం పలికింది. అయితే ఎన్నికల తర్వాత వాళ్ళందరూ సైలెంట్ అయిపోయారు. మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, శైలజ నాథ్ లాంటివారు ఇప్పుడు ఆక్టివ్ గా లేరు. వీరిలో రఘువీరారెడ్డి రాజకీయాలు నుండి తప్పుకుంటే శైలజనాథ్ వైసీపీలో చేరిపోయారు. ఇది షర్మిలకు కాస్త ఇబ్బంది కలిగించే అంశమే. షర్మిల కాంగ్రెస్ లో చేరడం ద్వారా వైసీపీ అసంతృప్త నేతలు కాంగ్రెస్ వైపు ఆకర్షతులవుతారు అంటూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ లెక్కలు వేసుకుంది. కానీ శైలజ నాథ్ అంశం లో ఇది రివర్స్ లో జరిగింది. దీంతో డీలాపడ్డ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను తిరిగి ఉత్తేజ పరచాల్సిన బాధ్యత YS షర్మిలపై ఉంది. ప్రస్తుతం ఆమె ఆ పనిలోనే ఉన్నారని విజయవాడలో ఇల్లు సైతం కొన్నారని షర్మిల వర్గం చెబుతోంది. ఉగాది తరువాత విజయవాడ నుండే ఆమె రాజకీయం జరుపబోతున్నట్టు షర్మిల కార్యవర్గం చెబుతోంది. త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు చూస్తారు అంటూ వారు నమ్మకంగా చెబుతున్నారు.2024 ఎన్నికలకు ముందు వైయస్ వివేకానంద రెడ్డి హత్య పై ఏపీ రాజకీయాల్లో ఎంతటి దుమారం రేగింది అందరూ చూసారు. వివేకానంద రెడ్డి కుమార్తె సునీత, అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి చెల్లెలు షర్మిల ఇద్దరు ఏకతాటిపైకి వచ్చి వివేకానంద రెడ్డి హత్య పై చాలా ఆరోపణలు చేశారు. ఈ హత్య కేసులో నిందితులు బయట తిరుగుతున్నారని ఈ హత్య వెనుక ఉన్న అసలు నిజం బయటికి రావాలని వారు డిమాండ్ చేశారు. అయితే ఇప్పుడు ఎందుకో షర్మిల ఈ అంశంపై సైలెంట్ అయ్యారనే చర్చ రాజకీయాల్లో మొదలైంది. మొన్న 15వ తారీఖున వైయస్ వివేకానంద రెడ్డి ఆరో వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల లోని ఆయన సమాధిని దర్శించి నివాళులు అర్పించిన సునీత తర్వాత విజయవాడలో గవర్నర్ ను కలిసి తన తండ్రి హత్య కేసులో సిబిఐ విచారణ పునః ప్రారంభించాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తన తండ్రి హత్య కేసులో సాక్షులు ఒకొక్కరు గా చనిపోవడం పైనా ఆమె సందేహం వ్యక్తం చేశారు. అయితే ఆరోజు వైఎస్ షర్మిల సోషల్ మీడియా వేదికగా సైతం ఎక్కడా స్పందించలేదు. దేనితో వైయస్ సునీత, షర్మిల మధ్య అంతా ఓకేనా అని అనుమానాలు వెలువడుతున్నాయి. ఇలాంటి అనేక అనుమానాలకు చెక్ పెట్టాల్సిన బాధ్యత షర్మిల పైన ఉంది. మరి YS షర్మిల ఆ దిశగా ఎప్పుడు మీడియా, ప్రజల ముందుకు వస్తారో చూడాలి.

## భర్త హత్య కేసులో భార్య, ప్రియుడు అరెస్టు

**జయభేరి, ఏలూరు:**

జీలుగుమిల్లి మండలం లో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారదు. తాటియాకులగూడెం గ్రామం లో ఇంట్లో నిద్రిస్తున్న గంధం.బోస్(36) అనే వ్యక్తి పై దాడి చేసి హత్య చేసిన కేసు లో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు. అక్రమ సంబంధం నేపథ్యం లో నే హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. మృతుడి భార్య శాంతి కుమారి,ఆమె ప్రియుడు సొంగ గోపాల్ పోలీసులు అరెస్టు చేసామని ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరావు వెల్లడించారు.



# సొగసులో రంభకు..

కావ్య కళ్యాణ్రామ్ తెలుగు చిత్రాలలో కనిపించే భారతీయ నటి. ఆమె నటన జీవితం తెలంగాణ, హైదరాబాద్‌లో బాల నటుడిగా ప్రారంభమైంది. స్నేహమంటే ఇదేరా అనే సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా. ఆమె తదనంతరం గంగోత్రి, ఠాగూర్, విజయేంద్ర వర్మ, బాలు, బన్నీ, పాండురంగడు మరియు ఉల్లాసంగా ఉత్సాహంగా సహా అనేక ఇతర చిత్రాలలో కనిపించింది. ఎప్పుడు సోషల్ మీడియాలో కూడా యాక్టీవ్ ఉంటుంది ఈ ముద్దుగమ్మ. తాజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని సిజ్లింగ్ పోస్ట్ చేసింది ఈ బ్యూటీ. 13 జూలై 1992న ఆంధ్రప్రదేశ్ లోనే కొత్తగూడెంలో జన్మించింది అందాల తార కావ్య కళ్యాణ్ రామ్. హైదరాబాద్‌లో పెరిగింది. మహారాష్ట్రలోని పూణేలో సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి. 2001లో నాగార్జున, సుమంత్ మల్టీస్టారర్ చిత్రం స్నేహమంటే ఇదేరా తో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ అరంగేట్రం చేసింది. 2003లో గంగోత్రిలో చిన్నప్పటి గంగోత్రి పాత్రలో, ఠాగూర్ లో చిరు పెంచుకున్న పిల్లల్లో ఒకరిగా ఆకట్టుకుంది. తర్వాత అడవి రాముడులో ఆర్తి అగర్వాల్ చిన్నప్పటి పాత్రలో, విజయేంద్ర వర్మలో బాలయ్య కూతురి పాత్రలో మెప్పించింది. తర్వాత బాలు, బన్నీ, సుభాష్ చంద్రబోస్, పాండురంగడు, ఉల్లాసంగా ఉత్సహంగా వంటి చిత్రాల్లో బాలనటిగా కనిపించింది. 2022లో మసూదా అనే ఓ తెలుగు బ్లాక్ బస్టర్ హారర్ చిత్రంతో తొలిసారి హీరోయిన్ గా నటించింది ఈ వయ్యారి భామ. 2023లో బలగం, ఉస్తాద్ చిత్రాల్లో కథానాయకిగా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది. ఎప్పుడు సోషల్ మీడియాలో కూడా యాక్టీవ్ ఉంటుంది ఈ ముద్దుగమ్మ. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని సిజ్లింగ్ పోస్ట్ చేసింది ఈ బ్యూటీ. వీటిని చుసిన కుర్రాళ్లు నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కెయ్యండి.



# ఈ కాంత వంటి అందం ఆ జాబిల్లికైన ఉంటుందా..?

10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మృణాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోని IBMలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చేంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com